# అభిమాని

–కొత్తపి గణపతిరావు

అడల్ట్స్ ఓన్లీ!

''హలో రావుగారేనా?''

''అవును మీరెవరు?''

''నేను మీ అభిమానినిలెండి. చిత్రమేమిటంటే ముందు నేను మీకు అభిమానిని. తర్వాత మీరు నాకు అభిమాని అయ్యారు''

''ఏమిటో అంతా తికమకగా ఉంది. మీరెవరో కాస్త అర్థమయ్యేటట్లు చెప్పొచ్చుగా?''

''అదేమిటండి బాబూ! ఈమాత్రం సస్పెన్సు కూడా భరించలేకపోతే ఎలా రచయితలయి ఉండి కూడా, మీరు మాత్రం పాఠకులను సస్పెన్స్‌లో పడేయటంలే...''

''సర్లెండి, అంత గొప్ప రచయితను కానుగాని యింతకీ మీరెవరో చెప్పండి యిబ్బంది పెట్టక''

''చెప్పాను కదండీ, మీ అభిమానినని''

''సరే...అభిమానిగారూ! మీ పేరేమిటి? ఎక్కడ నుంచి మాట్లాడుతున్నారు. విషయం ఏమిటి? యిప్పటికయినా చెబుతారా?''

''పెద్దగా విషయమేమీ లేదు. మీ ఫ్యామిలీనంతటినీ యివాళ ట్రెయిన్ ఎక్కించినట్టున్నారు. ఇంట్లో ఒక్కళ్లే ఉన్నారా?''

''ఓహో...అయితే నా విషయాలన్నీ మీరు తెలుసుకుంటున్నారన్నమాట, అవును...అయితే?''

''ఏం లేదు, వర్షం పడుతోంది. పైగా వాయుగుండం బంగాళాఖాతంలో...ఈదురుగాలులు అప్పుడే మొదలయ్యాయి. కనీసం రెండు మూడు రోజులుంటుందేమో! పాపం ఫ్యామిలీ కూడా లేదు''


''లేదు. నిజమే. అయితే మీరెందుకు మరీ జాలిపడుతున్నారు నా మీద''

''అదేం ప్రశ్నండీ బాబూ! అభిమానిని కదా! మీరు బాధపడితే నేను చూడగలనా?''

''చూడండీ ఫోనులో ఏమిటీ అల్లరి? అభిమానినంటారు ఎవరో చెప్పరు. విషయమేమిటో మీకేం కావాలో చెప్పరు...''

''ఏం కావాలో చెబుతాను, యిస్తారా మరి?''

''సారీ...మీరేదేదో మాట్లాడుతున్నారు. ఫోన్ పెట్టేస్తున్నాను.''



''ఏం...ఇంకా పెట్టలేదేం? పెట్టలేరు. ఎంతకు బెట్టు ఉన్నా ఆడపిల్ల, అందులో అభిమానినంటుంది ఎవరో తెలుసుకోకుండా ఎలా పెట్టేస్తారులెండి?''

ఫోన్ పెట్టేశాడు రావు.

కొద్దిసేపట్లో మళ్లీ రింగయింది.

''ఏం కోపం వచ్చిందా? ఇంక మిమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా విషయానికొస్తున్నాను. ఫ్యామిలీ ఊళ్లో లేదు. వర్షం...ఈదురుగాలులు...చలి....ఎవరికైనా యిబ్బందే...అభిమానిగా నేను రానా?''

''మీరా? ఎందుకు?''

''కంపెనీకి''

''శృతిమించిపోతుంది''

''నేను వచ్చాక సరిచేద్దురుగానిలెండి. మీకు ఏ శృతి ఇష్టమో నాకేం తెలుసు?''

ఫోన్ పెట్టేశాడు రావు.

ఛ...ఆడవాళ్లు మరీ బరితెగించిపోతున్నారు.

ఎవరో...ఏమిటో...అభిమానినంటూ అల్లరి పట్టిస్తుంది.

సమయం ఏడు గంటలు కావస్తుంది.

ఈదురుగాలి...అరగంట క్రితమే కరెంటు పోయింది.

నగరానికి దూరంగా ఉన్న కాలనీ అది.

తుపాను...చీకటి...

కాలనీ రోడ్డు మామూలుగానే పెద్ద అలికిడి ఉండదు. ఇలాంటి సమయంలో యింకేం వుంటుంది.

క్యాండిల్ ఒకటి వెలిగించి గాలి తగలకుండా లైటు డూమ్ పెట్టాడు. కొబ్బరి ఆకుల మీంచి జారుతున్న నీటి చుక్కలు తెగిన ముత్యాల దండ లోంచి కిందికి పడుతున్న ముత్యాల్లా మెరుస్తున్నాయి.

వర్షంలో తడుస్తున్న చిన్న చిన్న పూలమొక్కలు...తలకు స్నానం చెయ్యమంటే వద్దు అంటూ మారాం చేస్తున్న పిల్లల్లా అటూ ఇటూ కదులుతూనే స్నానమాడుతున్నాయి.

ఇంట్లో ఉన్న కారప్పూస కాస్త ప్లేట్లో వేసుకుని బయట సిటవుట్‌లో కుర్చీ వేసుకుని ఇలా ప్రకృతిని ఆరాధించడం ఆస్వాదించడం రావుకు పరిపాటే.

ఇంతలో మెరుపు మెరిసింది. ఆ మెరుపుతోపాటే ఓ స్త్రీ నిండుగా కప్పుకుని ఉంది, గేటు తీసుకుని వచ్చేసింది.

రావుకి ఒక్కసారి గుండె గుభిల్లుమంది. ఇంతకుముందు ఫోన్ చేసిన అభిమాని గుర్తుకొచ్చింది.

''మీరు! ''అని రావు అంటుండగానే ముసుగు తొలగించిందామె. పూర్తిగా తడిసి...నీరోడుతున్న ఆమెను మసక వెలుతురులో పరీక్షగా చూస్తూ-

''రాధికగారూ! మీరా?'' ఆశ్చర్యంగా అడిగాడు రావు.

''అవును''

హమ్మయ్య...కొంపదీసి ఆ అభిమానేమోనని హడలిపోయాను అని మనసులోనే అనుకుంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రావు.

ఎందుకంటే రాధికంటే అతడికి విపరీతమైన గౌరవం.

**కోరికల సెగలలో కాలిపోతున్న యవ్వనసంపద రావు విశాల వక్షస్థలాన్ని ఆక్రమించుకుంది. అతని వీపుపైన రాధిక చేతులు బిగుసుకుంటూ ఆమె ఆవేశపు తీక్షణతకు అర్థం చెబుతున్నాయి. అతని ఛాతీకి ఒరుసుకుంటున్న ఆమె వక్షసంపదలోంచి పుడుతున్న విద్యుత్తరంగాలు అతన్ని వివశుణ్ణి చేస్తున్నాయి.**

''ఇదుగోండి, ముందు టవల్‌తో వళ్లు తల తుడుచుకోండి, పూర్తిగా తడిసిపోయారు. చీరేదైనా యిమ్మంటారా?'' టవల్ అందిస్తూ అడిగాడు రావు.

''ఇవ్వండి'' చలికి కొంచెం వణుకుతూ అడిగింది రాధిక.

గదిలోకి వెళ్లి ఓ చీర తెచ్చి అందించాడు.

''మీరు ఆ గదిలోకి వెళ్లి చీర మార్చుకోండి'' అంటూ క్యాండిల్ తీసుకెళ్లి ప్రక్కగదిలో పెట్టాడు.

రాధిక ఉంటున్నది ప్రక్కనున్న కాలనీయే. వాళ్లాయన ఏదో షిప్పుల్లో పనిచేస్తుంటాడు. సంవత్సరమంతా సముద్రం మీదేనట. సంవత్సరంలో ఓ నెల మాత్రం ఇంట్లో ఉంటాడు.

రాధికకు ఇద్దరు పిల్లలు. అయినా ఏమాత్రం చెక్కు చెదరని అందం ఆమె స్వంతం. సంవత్సరంలో భర్త పదకొండు నెలలు పూర్తిగా ఇంట్లోలేకపోయినా...గుట్టుగా సంసారాన్ని నడుపుకొస్తుంది రాధిక. బయటికి వస్తే వంచిన తల ఎత్తకుండా తన పనేదో తాను చూసుకుంటూ వెళ్లిపోతుంది. ఇలాంటి పరిస్థితిలో ఉన్న ఆడవాళ్ల మీద జనరల్‌గా ఏవేవో కథలుంటాయి. చాలావరకు ఆ కథలు నిజమే అవుతాయి.

కానీ రాధిక విషయంలో అలాంటి కథలుగాని కనీసం ఓ మాటగాని ఎవరూ అనడానికి వీలులేనట్టుగా ఉంటుందామె నడవడిక. అందుకే ఆమె అంటే రావుకి ఎనలేని గౌరవం.

చీర మార్చుకుని తలుపు తీసింది రాధిక.

తల తుడుచుకుని ఆరబోసుకున్న నల్లని ఒత్తయిన జుట్టు, తడిసిన మల్లెమొగ్గలా స్వచ్ఛంగా ఉన్న ముఖం...నీలి పూలున్న తెల్లని చీరలో సింపుల్‌గా సూపర్బ్‌గా ఉందామె.

చూస్తూ ఓ క్షణం కళ్లు తిప్పుకోలేకపోయాడు రావు. ఇంతలో వివేకం వెన్ను తట్టింది.

''రాధికగారూ! మీరు బాగా తడిసిపోయారు. చలి బాగా వుంది. కాస్త టీ పెట్టనా?''

''నేనుండగా మీరు టీ పెట్టడం ఏమిటండీ నేను పెడతాను''

''అబ్బె...మీరు ప్రస్తుతం నా గెస్టు. పైగా ఇది మా ఇల్లు యిక్కడ మీకు కొత్త. ఎక్కడ ఏముందో ఏం తెలుస్తుంది?''

''మాకు కొత్తేమిటండీ? క్షణంలో ఎక్కడ ఏముందో తెలుసుకోగలం. మీ ఆవిడంత బాగా మరి నేను చెయ్యగలనో లేదో తెలియదుగాని నేను బాగానే చెయ్యగలను టీ''

''సరే మీ ఇష్టం'' అంటూ క్యాండిల్‌ని కిచెన్‌లో పెట్టాడు రావు. టీ సరంజామా అంతా రాధికకు అందించాడు.

''ఇంతకీ ఈ వేళప్పుడు మీరు...'' మనసులో అనుమానాన్ని మాటల్లో




మానవ జీవితంలోని అతి ముఖ్యమైన శృంగార భావాన్ని ఉద్దీపన చేసే శక్తి కొన్ని వస్తువులకు వుంది. మల్లెపూలు, తాంబూలసేవనం, ఉల్లిపాయలు, మునగకాయలతో చేసే వంటకాలు, బూడిద గుమ్మడికాయతో చేసే స్వీట్స్, ఆహార పదార్థాలు కామోద్దీపన కలిగిస్తాయని తెలుస్తుంది.

వాసనలు, రుచులు, ఏ విధంగా సెక్స్‌ను ప్రభావితం చేస్తాయన్న అంశంమీద చికాగోలో సుదీర్ఘమైన పరిశోధనలు జరిపారు. మస్క్ లేదా కస్తూరి పరిమళం సెక్స్ ప్రేరకమని తేలింది. అదే విధంగా ఖరీదైన కలోన్ లేదా పెర్ఫ్యూమ్స్‌కంటే దోసకాయ, కాండీ, బేబీ పౌడర్ వాసనలు సెక్స్‌ను ప్రేరేపిస్తాయట. చెర్రీలు, మాడిపోయిన మాంసం వాసనలు రొమాంటిక్ ఫీలింగ్స్‌ను సర్వనాశనం చేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు.

-ఆదెళ్ల

పెడుతూ అడిగాడు రావు.

''చెబుతాను. టీ తాగుతూ మాట్లాడుకుందాం''

రాధిక టీ చేస్తుందన్న మాటేగాని ఆవిడ మనసు ఎక్కడో ఉంది. ఏదో లోకంలో ఉన్నట్టు యాంత్రికంగా చేస్తోందే తప్ప దృష్టి టీ చెయ్యడంమీద లేదన్న విషయం రావు గ్రహించాడు. ఎందుకంటే ఒకటికి రెండుసార్లు టీపొడి గుమ్మరించింది. పాలు పొయ్యబోతూ ప్రక్కన పోసింది. మొత్తానికి టీ చెయ్యడం అయిందనిపించి కప్పుల్లో పోసింది. కప్పు అందిస్తున్నప్పుడు ఆమె చేతులు వణకడం గమనించాడు రావు.

''రండి హాల్లో కూర్చుని టీ తాగుదాం'' అంటూ హాల్లోని కుర్చీలో తను కూర్చుంటూ సోఫా చూపించాడామెకు కూర్చోమని. అన్యమనస్కంగానే కూర్చున్న రాధిక పైట స్థానభ్రంశం చెందటం ఆమె గమనించలేదా? గమనించినా పట్టించుకోలేదా? అన్న అనుమానం కల్గింది రావుకు.

''రాధిక గారూ! ఏమిటంత దీర్ఘాలోచన. పూర్తిగా పరిసరాల్నే మర్చిపోతున్నారు. టీ త్రాగండి'' సభ్యతా సంస్కారాలు వెనక్కులాగుతున్నా మధురఫలాల్లా ముందర కనిపిస్తున్న ఆమె వక్షోజాల నుంచి దృష్టి మరల్చుకోవడం కష్టంగానే ఉంది రావుకు.

ఆమె పైట సర్దుకోలేదు. నెమ్మదిగా అంది...

''ఫోన్లో మీతో అంత ధైర్యంగా మాట్లాడాను. నాకే థ్రిల్లింగ్‌గా అన్పించింది. కానీ ఎదురుపడేసరికి...''

మతిపోయినంత పనయింది రావుకు. ''అంటే...మీరు..మీరు..ఫోన్ చేసింది మీరా?''

''అవును. నేనే''

''మీరా...నమ్మలేకపోతున్నాను రాధికగారూ...మీరు..మీరంటే నాకు చాలా గౌరవం''

''తెలుసు. అయినా ప్రేమ...ఆరాధన...అదే నా అందాల మీద లేకపోతే నాకే తెలియని నా అందాల్ని అంత బాగా ఎలా వర్ణించగలరు మీ కథలో. మీరు రాసిన 'గుణవతి' కథలో. పేరు చూసి పాత చింతకాయపచ్చడిలా అన్పించినా...అందులో మీరు హీరోయిన్‌ని వర్ణించిన తీరు చూస్తుంటే నాకు మతిపోయినంత పనయిందంటే నమ్మండి. ఆ వర్ణనకు ఇన్‌స్పిరేషన్ నేనేనన్న విషయం అర్థమయి ఎంత గర్వపడ్డానో...నన్ను నా అందాల్ని అంతగా ఆరాధించి ఆకాశానికెత్తేసిన మీకు కృతజ్ఞతాపూర్వకంగా...''

''రాధికగారూ!''

''అవును...కాదనకండి...మీరు కథలో రాసినట్టుగా నేను గుణవతినే. ఎంత అందం నా స్వంతమయినా ఉద్యోగంలో పడి నా భర్త నన్ను పట్టించుకోకపోయినా, పిచ్చెక్కించే నా అందాల్ని అందుకోవాలని ఎందరు ఆబగా నన్నే చూస్తున్నా...యిన్నాళ్లు గుణవతిగానే నిలిచాను. కానీ రావుగారు మీరు...మీలాంటి రసహృదయుల గుండెల మీద వాలిపోయి ఈ అందాలకు అర్థం పరమార్థం చేకూర్చాలని ఆరాటపడుతున్నాను తప్పా? మీరంతగా వర్ణించిన అందాలు-మీలో కవితా ప్రవాహాన్ని వెల్లువలా ఉరికింపచేసిన అందాలు అడవికాచిన వెన్నెలలా మిగిలిపోవడం సమంజసమేనా? మీరే చెప్పండి

ఓ ఆరాధకుడి ఆవేశంలో ఈ అందాల్ని కరిగిపోనివ్వండి. ఓ రసహృదయుని చేతిలో ఇవి ఓ మధుర రాగాన్ని పలకనివ్వండి.....రండి.....అందుకోండి...''తమకంగా చేతులు చాచి ముందుకొచ్చి రావుని గట్టిగా పెనవేసుకుంది రాధిక.

అనుకోని పరిణామం. కోరికల సెగలలో కాలిపోతున్న యవ్వనసంపద రావు విశాల వక్షస్థలాన్ని ఆక్రమించుకుంది.

అతని వీపుపైన రాధిక చేతులు బిగుసుకుంటూ ఆమె ఆవేశపు తీక్షణతకు అర్థం చెబుతున్నాయి. అతని ఛాతీకి ఒరుసుకుంటున్న ఆమె వక్షసంపదలోంచి పుడుతున్న విద్యుత్తరంగాలు అతన్ని వివశుణ్ణి చేస్తున్నాయి.

ప్రకృతి బలమైనది- అంతకు వెయ్యి రెట్లు బలమయినది వివేకవంతుని లోని వివేకం.

కోరిక ఎంతకు తెగిస్తుందో కర్తవ్యం అంతకు వందరెట్లు వెన్ను తట్టి నిలబెడుతుంది.

సున్నితంగా రాధికను దూరంగా నెడుతూ

''చూడండి రాధికగారూ...ఇంతవరకూ మీరంటే నాకు చాలా గౌరవం ఉంది. పిచ్చెక్కించే మీ అందాలను పొగిడినట్టుగానే మీ చుట్టూ ఓ గిరిగీసుకుని అందులోకి అడుగుపెడితే మాడి మసయిపోతారు జాగ్రత్త అని హెచ్చరించినట్టుండే మీ ప్రవర్తన మీద మరింత గౌరవం. ఆ గౌరవంతోనే కథలో మీ పాత్రని ఆకాశానికెత్తి, అబలి అశక్తురాలు అనే భావంతో ఆశలు తీర్చుకోవాలనే పురుష పాత్రకు మీరు బుద్ధి చెప్పేట్టు తీర్చిదిద్దాను. కథకు ఇన్‌స్పిరేషన్ మీ అందం-ఆకర్షణ-మీ నడవడిక మీదున్న గౌరవం. మీరు నన్ను కథలోని పురుష పాత్రలో ఊహించుకుంటున్నారు. అవకాశం వుండవచ్చు. మీ అందం మీది ఆకర్షణ, ఆరాధనా ప్రభావం మూలంగా కథలోని పురుష పాత్ర సృష్టిలో నా పోలికలు కన్పించవచ్చు. కానీ...పాత్రలు నేను నా యిష్టమొచ్చినట్టు చిత్రించగలను. కానీ రచయితగా నన్ను సృష్టించింది మాత్రం నా హృదయం. ఒక విధంగా అది దైవానుగ్రహం.

మల్లెతీగకు ఉల్లి పూవు ఎప్పుడూ పూయదు.

కథల కోసమే నీతులు వ్రాస్తూ నిజ జీవితంలో ప్రలోభాలకు లొంగిపోయే వాడికి రచయిత అన్పించుకునే అర్హత లేదు''

అంటున్న రావునొక్కసారి తేరిపార చూసింది రాధిక. అప్రయత్నంగా ఆమె కళ్లలో నీళ్లు సుడులు తిరిగాయి.

చేతులు జోడించి నమస్కరిస్తూ-

''రావుగారూ! అభిమానానికి అర్థం వేరేగా ఊహించుకున్న నన్ను క్షమించండి. ఇక నుంచి నేను మీ నిజమైన అభిమానిని'' అంటూ చరచరా నడిచి వెళ్లిపోయింది రాధిక.

కల్మషాన్ని కడిగేస్తుందా అన్నట్టు వర్షం కురుస్తూనే వుంది రాధికను తడుపుతూ... ★

